News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :122 | ఖమ్మం | మంగళవారం, జూన్ 17, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## ఐ.ఏ.ఎస్ ఆశయాలను సైతం అనగదొక్కుతున్న

# రాజకీయ విపత్తులు

- "అంతట జగమెరిగిన సత్యమే" కానీ, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా చిత్రనకు గురవుతున్న ములుగు జిల్లా."
- "భద్రాద్రి - ములుగు ఇరు జిల్లాల్లో ఇంత మార్పు"
- "అధికారుల అనుమతి అక్టోబర్ లో డి.ఎల్.ఎస్.సి పొందినవి 36, అమల్లో ఉన్నవి 9"
- "టి.జి.ఎం.డి.సి. శాఖలో తెగని చిక్కు ముడులు"
- " భద్రాద్రి జిల్లాలో ఒకే ఒక్క వారంలో 2.50.00.000 క్యూబిక్ మీటర్ల కి పర్మిషన్ అనుమతి, ఆ జిల్లాలో అలా ఎలా.?"
- "బూడిదలో పోసిన పన్నీరు తీరుగా, ఇసుక కాంట్రాక్టర్ల సొమ్ములు."
- "గిరిజన చట్టాలు ఎవరికోసం, ప్రజల కోసమా.! ప్రభుత్వాల కోసమా.!"
- "ములుగు జిల్లాలో గిరిజన ఉపాధికి గండి"
- "ములుగు జిల్లాలో మాజీ ఇసుక కాంట్రాక్టర్ల మాయాజాలం.!"
- "అప్పటి కాంట్రాక్టర్లకు, ఇప్పటి రాజకీయ నాయకుల అండదండలు.?"

"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్": తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక పాలసీలో నూతన ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానం పెట్టుబడిదారులకు తలనొప్పిగా మారింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మాత్రమే పక్క ప్రణాళికతో అనుమతులు అమలవుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా గిరిజన ప్రాంతాలలో ఇసుక సొసైటీలో ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ, గత ప్రభుత్వంలో రావలసిన ఇసుక బిల్లులు ఇప్పటికీ రాకపోయినా.! ఇసుక లిఫ్టింగ్ విధానంపై ఎన్నో గిరిజన కుటుంబాల జీవన ఉపాధి ఆధారపడి ఉందని గ్రహించిన ఇసుక కాంట్రాక్టర్లు మరల మానవత్వంతో మనో ధైర్యంతో ఇసుక సొసైటీలలో పెట్టిన సొమ్ములు తిరిగి అనుకున్న సమయానికి వస్తాయో రావో అని భయాందోళనతో ఉన్న కానీ, గిరిజన కుటుంబాలకు ఆర్థిక లబ్ధి కుర్చడం కోసం ఇసుక లిఫ్టింగ్ విధానం నిరంతర ప్రక్రియగా భావించి, ఇసుక కాంట్రాక్టర్లు కోట్ల రూపాయలను పెట్టుబడిగా పెడుతూ. చిల్లర వేరుకునే పరిస్థితులు ప్రస్తుతం రాష్ట్రంలో దర్శనమిస్తున్నాయి.. పోనీ ఇదంతా చూస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా ఇసుక పై పెట్టే పెట్టుబడులను ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులో మమేకం చేసుకొని ఇసుక సొసైటీలను కొనసాగిస్తదా అంటే అది లేదు, ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక బడ్జెట్ డేటాను చూసి ప్రభుత్వమే అయోమయంలో ఉంది. ఇలాంటి సమయంలో ఇసుక రీచుల పై పెట్టుబడి పెట్టడం అంటే,

వివరాలు 2లో..





# రైతు పెట్టుబడికి రెండింతలు రావాలి

చిక్కుముళ్లు, సమస్యలతో ఉన్న రాష్ట్రాన్ని చీకటి నుంచి వెలుగు వైపు నడిపిస్తుంటే... కొంత సమయం ఇద్దామన్న కనీస ఇంగితం లేకుండా ప్రతిపక్షాలు వ్యవహరిస్తున్నాయి. రాష్ట్రాన్ని సరిదిద్దే అవకాశమివ్వకుండా ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశంతో ఉన్నారు. నేనేమైనా ఫాంహౌస్‌లో పడుకున్నానా? నేను, మంత్రులు రోజూ అందర్నీ కలుస్తున్నాం. గతంలో సీఎం ఎన్నిసార్లు బయట తిరిగారు... సచివాలయానికి వచ్చారో లెక్కలు తీయాలి. ప్రజలంతా అప్పటి, ప్రస్తుత పరిపాలనను పోల్చిచూడాలి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



- అప్పుడే పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధ్యం
- 9 రోజుల్లో అన్నదాతల ఖాతాల్లో రూ.9 వేల కోట్ల రైతుభరోసా నిధులు జమ చేస్తాం
- గత ప్రభుత్వానిది ఆర్థిక విధ్వంసం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- రైతునేస్తం కార్యక్రమంలో బటన్ నొక్కి 'భరోసా' నిధులను విడుదల చేసిన సీఎం

వివరాలు 2లో..

## అమెరికాలో కాల్పుల కలకలం.... ముగ్గురి మృతి



- అమెరికాలో మరోసారి కాల్పుల ఘటనతో ఉద్రిక్తత
- ఉటా రాష్ట్రంలోని సెంటెనియల్ పార్క్‌లో దారుణం
- వెస్ట్‌ఫెస్ట్ కార్నివాల్‌లో ఆదివారం రాత్రి ఈ ఘటన
- ఎనిమిది నెలల చిన్నారితో పాటు ముగ్గురు మృతి చెందినట్లు నిర్ధారణ
- ఇద్దరికి గాయాలు, ఆసుపత్రిలో చికిత్స
- ఘటనపై వెస్ట్ వ్యాలీ సిటీ పోలీసులు దర్యాప్తు

వివరాలు 2లో..

# సివిల్ వివాదాల్లో జోక్యం మానరా?

- 30 పిటిషన్‌లలో 25 అవే ఉంటున్నాయ్
- కోర్టులో పెండింగ్ ఉంటే మీరెలా ఆదేశాలిస్తారు?
- పోలీసుల తీరుపై హైకోర్టు అసహనం

సివిల్ వివాదాల్లో పోలీసుల జోక్యంపై హైకోర్టు సోమవారం మరోసారి అసహనం వ్యక్తంచేసింది. ఎన్నిసార్లు చెప్పినా తీరు మారడంలేదని ఆగ్రహం వ్యక్తంచేసింది. "హైకోర్టులో పోలీసులపై 30 పిటిషన్‌లు దాఖలవుతుంటే వాటిలో 25 సివిల్ వివాదాల్లో జోక్యానికి సంబంధించినవే ఉంటున్నాయి. సివిల్ కోర్టుల్లో ఉన్న వివాదాల్లో మీరెందుకు జోక్యం చేసుకుంటున్నారు? అన్ని పనులను మీరే చేస్తే మంచిది. కోర్టులపై భారం కూడా ఉండదు. ఇళ్లు, స్థలాలను ఖాళీ చేయించడం, రెంట్ కంట్రోల్ యాక్ట్ బాధ్యతలన్నీ మీకే అప్పగించేలా వచ్చే శాసనసభ సమావేశాల్లో చట్టాన్ని సవరించాలని ప్రభుత్వానికి చెప్పండి. విల్లు, గిఫ్ట్‌డీడ్‌ల

వివరాలు 2లో..




## జనాలను పెట్టి కోడిగుడ్లు, టమాటాలు వేయించాలనుకోవడం దారుణం



- జగన్ పర్యటనలను అడ్డుకోవాలనుకుంటున్నారని అంబటి మండిపాటు
- జగన్ బందోబస్తు బాధ్యత పోలీసులదేనని వ్యాఖ్య
- చంద్రబాబు రాజకీయాలను చిన్నప్పటి నుంచి చూస్తున్నామని ఎద్దేవా

వివరాలు 2లో..

## కాంగ్రెస్‌కు వ్యవసాయానికి విడదీయరాని సంబంధం



కాంగ్రెస్ కు వ్యవసాయానికి విడదీయరాని సంబంధం ఉందన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. రైతుల కోసం కాంగ్రెస్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నాను. హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని అగ్రి వర్శిటీలో రైతు నేస్తం ప్రారంభం సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు.కాంగ్రెస్ అంటేనే రుణమాఫీ,మద్దతు ధర, బోనస్,. కాంగ్రెస్ అంటేనే ఉచిత కరెంట్. కాంగ్రెస్ కు రైతులకు విడదీయరాని

వివరాలు 2లో..

## మంత్రి పొంగులేటిపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం..

- మంత్రి పొంగులేటిపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం
- స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై పొంగులేటి ప్రకటనపై అభ్యంతరం
- కేబినెట్‌లో చర్చించకుండా మాట్లాడటం సరికాదన్న పీసీసీ చీఫ్
- ఒకరి శాఖపై మరొకరు మాట్లాడొద్దని హితవు
- కోర్టు పరిధిలోని అంశాలపై జాగ్రత్తగా ఉండాలని మంత్రులకు సూచన



తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్ల అంశంపై మంత్రి పొంగులేటి చేసిన ప్రకటన పట్ల ఆయన అభ్యంతరం తెలిపారు. కీలకమైన అంశాలను మంత్రివర్గంలో చర్చించకుండా నేరుగా మీడియాతో మాట్లాడటం సరైన పద్ధతి కాదని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలో కూడా చర్చించకుండా

వివరాలు 2లో..

# ప్రభుత్వం నిధులెందుకు చెల్లించింది?

- ఎఫ్ఈవోతో ఎవరెవరు సమావేశమయ్యారు?
- ఫార్ములా-ఈ రేస్ కేసులో కేటీఆర్‌పై అనిశా ప్రశ్నల వర్షం
- ఎనిమిది గంటలపాటు సుదీర్ఘ విచారణ
- సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ అప్పగించాలంటూ ఆదేశం

ఫార్ములా-ఈ రేస్ కేసులో మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను అవినీతి నిరోధక శాఖ(అనిశా) అధికారులు సోమవారం ఎనిమిది గంటలపాటు సుదీర్ఘ విచారణ చేశారు. ఈసారి ప్రధానంగా ఫార్ములా-ఈ ఆపరేషన్స్(ఎఫ్ఈవో) సంస్థతో పరిచయం, రేసు నిర్వహణ కోసం జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు, నిధుల చెల్లింపుల వంటి అంశాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఇదే కేసులో కేటీఆర్‌ను జనవరి 9న అనిశా అధికారులు విచారించిన విషయం తెలిసిందే. అనంతరం... రేస్ నిర్వహణపై ఎఫ్ఈవో ప్రతినిధులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెండుసార్లు విచారించారు. వారి నుంచి సేకరించిన సమాచారం ఆధారంగానే సోమవారం కేటీఆర్‌పై విచారణ సాగినట్లు తెలుస్తోంది. కేటీఆర్ వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్న అధికారులు అవసరమైతే మరోసారి పిలుస్తామని చెప్పి పంపించి వేశారు. ఆయన పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో ఉపయోగించిన సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్‌లను



వివరాలు 2లో..

# ఐ.ఏ.ఎస్ ఆశయాలను సైతం అనగదొక్కుతున్న రాజకీయ విపత్తులు

- మొదటి పేజీ తరువాయి

గాల్లో దీపం పెట్టినట్టే అని తెలిసి కూడా పెట్టుబడులు పెడుతున్న కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించకపోగా.! వారిపై ఇసుక పాలసీ విధానంపై ఆంక్షలు విధించే అధికారులు జిల్లాకి ఒకలాగా ఇసుక పాలసీ ప్రణాళికలో పక్షపాతం చూపిస్తున్నారు.. టీ.జీ.ఎం.డి.సి ఉన్నత అధికారుల విధి నిర్వహణ లోపాల వల్ల జిల్లా ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా చెక్కర్లు కొడుతున్న ఇసుక సొసైటీ కమిటీ సభ్యులు.. ఇటు వ్యవసాయ రంగంలో రైతులకు గిట్టుబాటు ధర లేక ఇంట్లో కూర్చొని ఉన్న నిరుద్యోగుల ఆకలి బాధలు చూడలేక. సతమతం అవుతున్న గిరిజన ఆకలి అరుపులు ములుగు జిల్లా వ్యాప్తంగా అలుముకున్నాయి.. ఒక 1.00.000 క్యూబిక్ మీటర్ల ఇసుక వెలికి తీయుట వలన 5000 లారీలకి ఉపాధి నిమిత్తం లోడింగ్ చేయుట వలన ఒక గ్రామంలో 50.00.000 పై చిలుకు ఉపాధి లభిస్తుంది.. ఒక క్యూబిక్ మీటర్ కి ప్రభుత్వం ప్రజా ఉపాధి నిమిత్తం కేటాయించిన ధర 40 ఇస్తుంది.. అంటే 1.00.000 క్యూబిక్ మీటర్ల కి 40.00.000 ఒక్కొక్క గ్రామానికి ఆర్థికంగా లబ్ధి చేకూరుతుంది.

గిరిజనులకు లబ్ధి చేకూర్చడం కోసం మొదలైనటువంటి ఇసుక సొసైటీ విధానంలో ఉన్నటువంటి సమస్యలకు పరిష్కార మార్గం వెతికి వాటిని తక్షణమే తొలగించి గిరిజన బతుకుల్లో ఆకలి బాధలను చల్లార్చాలని , మంగపేట - వాజేడు - వెంకటాపురం మండల - గిరిజనలు వారి ఆవేదనను ప్రభుత్వానికి పత్రిక ముఖంగా వినిపించుకున్నారు..

# రైతు పెట్టుబడికి రెండింతలు రావాలి

రాష్ట్రం మరో వందేళ్లయినా కోలుకోనివిధంగా గత భారాస ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్లలో విధ్వంసం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. విద్యార్థులు, రైతులు ఆత్మహత్య చేసుకుంటే ప్రతిపక్షాలు సంతోషంతో నృత్యాలు చేస్తున్నాయని, వారి చావులపై అధికారంలోకి రావచ్చన్న దురాశతో పనిచేస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి ఎన్ని కష్టాలు ఉన్నా.. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్న ఉద్దేశంతో రైతుభరోసా పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. తొమ్మిది రోజుల్లో 1.49 కోట్ల ఎకరాలకు... 70.11 లక్షల మంది రైతులకు రూ.9 వేల కోట్ల నగదు బదిలీ చేస్తామని చెప్పారు. తెలంగాణను దేశంలో నం.1 రాష్ట్రంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటామని అన్నారు. రైతుల పెట్టుబడికి రెండింతల లాభం వచ్చినపుడే రానున్న పదేళ్లలో రాష్ట్రం ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యమవుతుందని చెప్పారు. సోమవారం హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రైతు నేస్తం కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని... రైతుభరోసా నిధుల విడుదలను బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

### రైతుల ఆశీర్వాదం ఉంటేనే అధికారం

“రుణమాఫీ, రైతుభరోసా, ఉచిత విద్యుత్తు, ధాన్యం కొనుగోళు ,, రైతుబీమా, సన్న ధాన్యానికి బోనస్ కింద గడిచిన 18 నెలల్లో రైతుల కోసం ప్రభుత్వం రూ.1.01 లక్షల కోట్లు ఖర్చు పెట్టింది. భారాస హయాంలో రుణమాఫీ ఎంత జరిగింది? ఏడాదిలో మేం ఎంత మాఫీ చేశామో గ్రామాల్లో చర్చలు పెడతాం. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లకు ఐకేపీ కేంద్రాలు తెరవలేదు. మేం 8 వేల కేంద్రాలు తెరిచి, 48 గంటల్లో నగదు బదిలీ చేయడంతోపాటు బోనస్ ఇచ్చాం. గత ప్రభుత్వం ధరణి పేరిట దోపిడీ చేస్తే.. భూభారతితో పొంగులేటి అండగా ఉన్నారు. గతంలో ప్రభుత్వాన్ని నడిపినవాళ్లే ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు ఏర్పాటై 18 నెలలు తిరగకముందే నిందిస్తూ... వీధి నాటకాలతో బయలుదేరారు. వారు 2014లో రూ.లక్ష రుణమాఫీని నాలుగు విడతల్లో చేస్తే అసలుకు వడ్డీలు పెరిగాయి తప్ప రైతులకు ఏమీ మిగల్లేదు. 2018లో ఒకేసారి చేస్తామని చెప్పి ఐదేళ్ల తర్వాత రూ.11,500 కోట్లు రుణమాఫీ చేశారు. వాటిలో రూ.8,500 కోట్లు వడ్డీకి సరిపోయాయి. గత ప్రభుత్వం రెండు విడతల్లో చేసిన రుణమాఫీ రూ.16-17 వేల కోట్లకు మించలేదు. మా ప్రభుత్వానికి తొలి ఏడాదిలో ఎన్నో ఇబ్బందులున్నా ఒకేసారి రుణమాఫీ చేశాం.

### పేదల కడుపు నింపుతున్న సన్న బియ్యం

రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం ఇస్తే మిల్లర్లు కొంటున్నారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు సన్న వడ్లు పండించాలని, క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని రైతులకు విజ్ఞప్తి చేశాం. దీంతో గత వానాకాలం సీజన్‌లో 60 శాతం సన్న వడ్లు పండించారు. రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం పేదల కడుపు నింపుతోంది. రైతుల పంటలు కొనుగోలు చేస్తే రూ.7 వేల కోట్ల నష్టం వచ్చిందని, ప్రభుత్వం సత్రం నడపడం లేదని అప్పటి సీఎం అన్నారు. వరి వేస్తే ఉరివేసుకున్నట్లేనన్నారు. స్వయంగా తన 150 ఎకరాల్లో వడ్లు పండించి క్వింటాలుకు రూ.4,200 చొప్పున విక్రయించారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు వరి పండిస్తే ప్రభుత్వమే కొంటుందని మేం చెప్పాం. దీంతో 2.2 లక్షల టన్నుల వడ్లు పండించి దేశంలోనే తొలి స్థానంలో నిలిచారు. సన్న వడ్లు పండించడంలోనూ అగ్రస్థానం మనదే. ఇంతకన్నా రైతుల కళ్లలో ఆనందం ఏముంటుంది?

### రూ.8.29 లక్షల అప్పులు మోపారు..

బిల్లులు రాలేదని మాజీ సర్పంచులు అంటున్నారు. మా ప్రభుత్వం వచ్చేనాటికి వారి పదవీకాలం ముగిసిపోయింది. గత ప్రభుత్వం రూ.1.29 లక్షల కోట్ల బిల్లులను చెల్లించలేదు. ఇందులో రూ.60 వేల కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సినవి కాగా... రూ.20 వేల కోట్లు ఉచిత విద్యుత్తు బిల్లులవి. గత ప్రభుత్వం రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయలేదు. ప్రభుత్వ ఉద్యోగులకే రూ.12 వేల కోట్ల బకాయి పెట్టింది. రూ.8.29 లక్షల కోట్ల అప్పు మిగిల్చి ఆర్థిక విధ్వంసానికి పాల్పడింది. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దేందుకు రోజుకు 18 గంటలు పనిచేసినా సరిపోని పరిస్థితి. ఫీజు రీయింబర్స్‌మెంట్, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి అమలు కష్టంగా ఉంది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేని పరిస్థితి.

### 4 కోట్ల మందికి స్వేచ్ఛ వచ్చింది...

ట్యాపింగ్ కారణంగా గతంలో భార్యాభర్తలు ఫోన్‌లో మాట్లాడుకోవాలన్నా భయపడే పరిస్థితులుండేవి. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు కోట్ల మంది ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. కులగణన, ఎస్సీ వర్గీకరణ చేశాం. మా ప్రభుత్వంలో ఐదుగురు ఎస్సీలు మంత్రులు, స్పీకర్‌గా ఉన్నారు. గతంలో ఉన్నది ఒక్కరే. ఏడాదిలో 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. సివిల్స్ చదివే రైతుల పిల్లలకు రూ.2 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నాం.

### రైతులకు ఏఐపై అవగాహన కల్పించాలి

రాష్ట్రంలో పరిశ్రమలకు రాయితీలు, భూములు ఇచ్చినట్టు... రైతులకు సబ్సిడీ ఇవ్వడంతోపాటు ఏఐపై అవగాహన కల్పించాలి. రైతులకు వ్యవసాయ పరికరాలు అందించి, వాణిజ్య పంటల సాగును ప్రోత్సహిస్తాం. కుటుంబంలో నలుగురు ఉంటే.. ఒకరు వ్యవసాయం, ఒకరు ఇంటి పనులు, ఒకరు ఉద్యోగం, మరొకరు వ్యాపారం చేస్తే ఆర్థికంగా నిలబడుతుంది. రైతులకు ఏటా రూ.17 వేల కోట్ల విలువైన ఉచిత విద్యుత్తు అందిస్తున్నాం. వారందరూ సౌర విద్యుత్‌కు మారితే అదనంగా నెలకు రూ.2-3 వేల ఆదాయం వచ్చేలా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. రైతులు ఇంటివద్ద కూర్చున్నా ఆదాయం వచ్చేలా ప్రణాళిక రూపొందించాలని, సోలార్ పంపుసెట్లతో ప్రయోజనంపై వారికి అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశిస్తున్నా. ఏ భూమిలో ఏయే రకాల పంటలు, పండ్లు, కూరగాయలు వేయాలన్న విషయమై రైతులకు అవగాహన కల్పించాలి. అనుభవమున్నవారితో సదస్సులు నిర్వహించాలి. వారికి రోజుకు రూ.వెయ్యి గౌరవ భత్యం ఇవ్వాలి. కొడంగల్, తాండూరులలో కందిపప్పు, అచ్చంపేటలో దోసకాయలు పండుతాయి. దోసకాయ, కందిపప్పుతో వండిన కూరతో జొన్న రొట్టె తింటే చాలా బాగుండేది. ఇప్పుడు ఆ రుచులు పోయాయి. ఇప్పుడు తింటున్న మిల్లెట్స్ మన తాతముత్తాతలు తిన్నవి కాదా? జిమ్‌లకు వెళ్లి, స్టెరాయిడ్‌లు తీసుకుని ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దు. జొన్నరొట్టెలు తిని.. ఎవరి దుస్తులు వారు ఉతుక్కుంటే సిక్స్‌ప్యాక్ వస్తుంది.

### ఊర్లో ఇల్లు, పొలం రైతుకు గౌరవం..

ఊర్లో ఇల్లు, వ్యవసాయ భూమి ఉంటే రైతులకు ఆత్మగౌరవం. రాష్ట్రంలో రైతులందరికీ ప్రభుత్వం అండగా ఉంటుంది. వారు పంట మార్పిడి చేయాలి. ఏ పంట పండించినా కొంటాం. ప్రభుత్వంలో మంత్రులతో మంచి జట్టు ఉంది. అనుభవమున్నవారు ఉన్నారు. అందరి సహకారంతో మంచి పరిపాలన అందిస్తాం. ప్రతిపక్షాలు ఎంత గోల పెట్టినా, ధర్నాలు చేసినా పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుంది. గతంలో పదేళ్లు అధికారంలో ఉన్నవారు రైతుభరోసా, గిట్టుబాటు ధర, సర్పంచుల బిల్లులు ఎందుకు చెల్లించలేదు? ప్రతిపక్షాల తిట్లన్నీ మాకు ఆశీర్వాదం అవుతాయి. నేను ప్రజాసంక్షేమం కోసమే పనిచేస్తా. ఇక రైతులు, యువత ప్రతిపక్షాల పనిపట్టాలి” అని ముఖ్యమంత్రి అన్నారు.

# అమెరికాలో కాల్పుల కలకలం.... ముగ్గురి మృతి

అగ్రరాజ్యం అమెరికాలో మరోమారు నెత్తురోడిం ది. ఉన్మాదుల తుపాకుల తూటాలకు అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా యి. తాజాగా, ఉటా రాష్ట్రంలో జరిగిన ఓ పండుగలో చెలరేగిన కాల్పుల బీభత్సం, పసికందుతో సహా ముగ్గురిని బలిగొంది. ఈ దారుణ ఘటనతో యావత్ అమెరికా ఉలిక్కిపడింది, తుపాకీ సంస్కృతిపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

వివరాల్లోకి వెళితే, ఉటా రాష్ట్రంలోని వెస్ట్ వ్యాలీ సిటీలో గల సెంటెనియల్ పార్క్‌లో ఆదివారం రాత్రి ‘వెస్ట్‌ఫెస్ట్’ పేరిట జరుగుతున్న వార్షిక కార్నివాల్ ఆనందోత్సాహాల మధ్య ఈ విషాదం చోటుచేసుకుంది. కార్నివాల్ రైడ్‌ల సమీపంలో ఈ ఘాతుకం జరిగినట్లు తెలుస్తోంది. వెస్ట్ వ్యాలీ సిటీ పోలీసులు ఈ ఘటనను ధృవీకరిస్తూ, తమ అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా ప్రాథమిక సమాచారాన్ని వెల్లడించారు. “సెంటెనియల్ పార్క్‌లో జరుగుతున్న వెస్ట్‌ఫెస్ట్‌లో కాల్పులు జరిగాయి. పలువురు బాధితులు ఉన్నారు” అని పోలీసులు తమ పోస్టులో పేర్కొన్నారు.

ఈ అమానుష కాల్పుల్లో 8 నెలల పసికందు ఎజ్రా పంతలియోన్, 20 ఏళ్ల పాల్ తాహి, 21 ఏళ్ల ఏంజెలికా చావెజ్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. మరో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా, మరొకరికి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అత్యవసర సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని, క్షతగాత్రులను హుటాహుటిన సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.వెస్ట్ వ్యాలీ సిటీ పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తును ముమ్మరం చేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, రెండు వర్గాల మధ్య తలెత్తిన ఘర్షణ కాల్పులకు దారి తీసి ఉండవచ్చని, ఇది ప్రతీకార చర్యగా జరిగిన గ్యాంగ్ సంబంధిత దాడిగా పోలీసులు అనుమానిస్తున్నారు. “ఇది యాదృచ్ఛికంగా జరిగిన దాడి కాదు, నిర్దిష్ట వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారు” అని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

అగ్రరాజ్యంలో నిత్యకృత్యంగా మారిన తుపాకీ హింసకు ఈ ఘటన మరో చేదు నిదర్శనం. ఇటీవలి కాలంలో ఫిలడెల్ఫియా, బాల్టిమోర్ నగరాల్లో జరిగిన సామూహిక కాల్పుల ఘటనలు మరవకముందే ఉటాలో ఈ దారుణం చోటుచేసుకోవడం గమనార్హం. పౌరుల భద్రత, తుపాకుల నియంత్రణపై అమెరికాలో మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# ప్రభుత్వం నిధులెందుకు చెల్లించింది?

- మొదటి పేజీ తరువాయి

అప్పగించాలని ఆదేశించినట్లు సమాచారం. అంతకుముందు కేటీఆర్ ఉదయం 10 గంటల సమయంలో తన న్యాయవాది పూర్ణచంద్రరావుతో కలిసి అనిశా కార్యాలయానికి చేరుకున్నారు. న్యాయవాదిని విచారణ గదిలోకి అనుమతించలేదు. కేసు దర్యాప్తు అధికారి డీఎస్పీ మజీద్‌ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విచారణను ఎస్పీ రితిరాజ్, డైరెక్టర్ తరుణ్‌జోషి పర్యవేక్షించారు. ముందుగా సిద్ధం చేసుకున్న ప్రశ్నావళి ప్రకారం కేటీఆర్‌ను విచారించినట్లు సమాచారం. కారు రేసు నిర్వహణ కోసం ఎఫ్‌ఈవోకు అప్పటి భారాస ప్రభుత్వం పన్నులతో కలిపి దాదాపు రూ.55 కోట్లు చెల్లించింది. ఆర్థికశాఖ అనుమతి లేకుండా, ఆర్బీఐకి సమాచారం ఇవ్వకుండా విదేశీ సంస్థకు నేరుగా నిధులు చెల్లించడం నిబంధనలకు విరుద్ధం. ఇలా ఎందుకు చేయాల్సి వచ్చిందని అడిగినప్పుడు సమయాభావం కారణంగానే అలా చేయాల్సి వచ్చిందని కేటీఆర్ చెప్పినట్లు తెలుస్తోంది. స్పాన్సర్లు ఉండగా ప్రభుత్వమే ఎందుకు నిధులు చెల్లించిందని అడిగినప్పుడు స్పాన్సర్‌గా ఉన్న ఏస్‌నెక్స్ట్‌జెన్ అర్ధంతరంగా తప్పుకొందని, మరో సంస్థను వెతికే సమయం లేకపోవడం, రేసు ఆగిపోకూడదన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం రంగంలోకిదిగి మిగతా ప్రక్రియను కొనసాగించిందని చెప్పినట్లు సమాచారం. తన అనుమతితోనే ఈ నిధులను చెల్లించినట్లు కూడా కేటీఆర్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

### ఉత్తర ప్రత్యుత్తరాలు ఎలా జరిగాయి...

ఎఫ్‌ఈవో ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఎవరెవరు పాల్గొన్నారు... ఎన్నిసార్లు సమావేశమయ్యారు... ఉత్తర ప్రత్యుత్తరాలు ఎలా జరిగాయి... వంటి ప్రశ్నలనూ కేటీఆర్‌పై సంధించినట్లు తెలుస్తోంది. ఎఫ్‌ఈవోతో ఈ-మెయిల్ సంప్రదింపులు ఎలా జరిపారని అడిగిన ప్రశ్నకు... అంతా తన సెల్‌ఫోన్ ద్వారానే నిర్వహించానని, ప్రభుత్వానికి చెందిన కంప్యూటర్, ల్యాప్‌టాప్ వాడలేదని ఆయన చెప్పినట్లు సమాచారం. దాంతో 2021 జనవరి నుంచి 2023 డిసెంబరు వరకు వాడిన సెల్‌ఫోన్‌తోపాటు ల్యాప్‌టాప్‌లను తమకు అప్పగించాలని అధికారులు కోరగా... కేటీఆర్ అంగీకరించినట్లు సమాచారం. దాదాపు ఎనిమిది గంటలపాటు రెండు, మూడు విడతలుగా ఆయనను ప్రశ్నించారు. మధ్యలో భోజన విరామమిచ్చారు. విచారణ తతంగం మొత్తాన్నీ వీడియో చిత్రీకరించారు. ఆయన చెప్పిన వివరాలను నమోదు చేసి సంతకం తీసుకున్న తర్వాత విచారణ ముగిసిందని, అవసరమైతే మరోమారు హాజరుకావాల్సి ఉంటుందని చెప్పి కేటీఆర్‌ను పంపించారు. అక్కడ నుంచి నేరుగా కేటీఆర్ భారాస కార్యాలయానికి చేరుకున్నారు.

### అదే దారిలో ముఖ్యమంత్రి... భారీ బందోబస్తు

కేటీఆర్ విచారణ నేపథ్యంలో అనిశా కార్యాలయం చుట్టూ పశ్చిమ మండలం డీసీపీ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోలీసులను మోహరించారు. బందోబస్తును బంజారాహిల్స్ ఏసీపీ వెంకట్‌రెడ్డి పర్యవేక్షించారు. భారాస శ్రేణులు భారీగా తరలివచ్చే అవకాశమున్నట్లు తెలియడంతో... అనిశా కార్యాలయానికి దారితీసే రోడ్లపై బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఎంబీటీనగర్ నుంచి వెళ్లే వాహనాలను పూర్తిగా మళ్లించారు. ఉదయం 10 గంటల సమయంలో కేటీఆర్ తన కారులో అనిశా కార్యాలయానికి చేరుకున్నారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తల వాహనాలను మాత్రం పోలీసులు అనుమతించలేదు. దాంతో చాలామంది కార్యకర్తలు నడుచుకుంటూనే అనిశా కార్యాలయం వద్ద ఉన్న ఒక హోటల్‌కు చేరుకున్నారు. ఫలితంగా కమాండ్ కంట్రోల్‌కు దారితీసే రోడ్లు రద్దీగా మారాయి. ఇదే దారిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రావాల్సి ఉండటంతో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీసులు అక్కడున్న కార్యకర్తలను పంపించి వేశారు. హోటల్‌ను మూసివేయించి అందులో ఉన్న వారందర్నీ బయటకు పంపించారు. మధ్యాహ్నం 12.40 సమయంలో ముఖ్యమంత్రి... కమాండ్ కంట్రోల్ కార్యాలయానికి చేరుకున్నారు. ఆ తర్వాత హోటల్‌ను తెరుచుకునేందుకు పోలీసులు అనుమతించారు.

# కాంగ్రెస్‌కు వ్యవసాయానికి విడదీయరాని సంబంధం

- మొదటి పేజీ తరువాయి

సంబంధం ఉంది. 1034 వేదికల్లో రైతు నేస్తం ప్రోగ్రాం. రైతుల కోసం ఎన్నో పథకాలు అమలు చేశాం. అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేశాం. రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంట నష్టపోతే రైతులకు పరిహారం ఇవ్వలేదు. ఐదేళ్లలో రైతుల కోసం మూడున్నర లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. ఆర్థిక పరమైన ఇబ్బందులున్నా ఒక్క పథకాన్ని ఆపలేదు. సీఎం రేవంత్ రైతు భరోసా నిధులు ఇక్కడి నుంచే రిలీజ్ చేస్తారు.

ఎన్ని ఎకరాలున్నా వ్యవసాయ యోగ్యమైన భూములకు పూర్తి స్థాయిలో రైతు భరోసా ఇస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. 9 రోజుల్లో ప్రతి రైతులందరి ఖాతాలో డబ్బులు పడతాయని చెప్పారు భట్టి.

# మంత్రి పొంగులేటిపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం..

- మొదటి పేజీ తరువాయి

ఇటువంటి ప్రకటనలు చేయడం తగదని ఆయన స్పష్టం చేశారు. ఒక మంత్రిత్వ శాఖకు సంబంధించిన అంశంపై మరో మంత్రి మాట్లాడటాన్ని మహేశ్ కుమార్ గౌడ్ తప్పుబట్టారు. ఇది సరైన విధానం కాదని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా న్యాయస్థానాల పరిధిలో ఉన్న సున్నితమైన అంశాలపై మంత్రులు మాట్లాడేటప్పుడు అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే స్పందించాలని సూచించారు. మంత్రులు తమ శాఖల పరిధిలోని అంశాలపైనే దృష్టి సారించాలని, అనవసరమైన విషయాల్లో జోక్యం చేసుకోవద్దని హితవు పలికారు.ముందుగా పార్టీలో గానీ, కేబినెట్‌లో గానీ చర్చించకుండా బహిరంగ ప్రకటనలు చేయడం వల్ల అనవసరమైన వివాదాలు తలెత్తే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటువంటి చర్యలు పార్టీకి, ప్రభుత్వానికి కూడా ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంటుందని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో మంత్రులు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని వ్యవహరించాలని ఆయన కోరారు.

# సివిల్ వివాదాల్లో జోక్యం మానరా?

- మొదటి పేజీ తరువాయి

అమలులోనూ మీ జోక్యం ఉంటోంది” అని వ్యాఖ్యానించింది. హైదరాబాద్ బార్కాస్‌లోని 256 గజాల ఇంటి స్థలానికి సంబంధించి సివిల్ కోర్టులో వేసిన దావాను ఉపసంహరించుకోవాలని పోలీసులు తమను బెదిరిస్తున్నారంటూ మొహిసిన్ బఫానా హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై జస్టిస్ టి.వినోద్‌కుమార్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ మొహిసిన్ సోదరుడు సలాం బిన్ సయీద్ బఫానా ఒత్తిడితో పోలీసులు తమ క్లయింట్‌ను బెదిరిస్తున్నారన్నారు. హోంశాఖ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... దాడి జరిగినట్లు తమకు ఫిర్యాదు అందడంతోనే కేసు నమోదు చేశామన్నారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ... “సివిల్ కోర్టులో దావాను ఉపసంహరించుకోవాలని ఎలా చెబుతారు? పోలీసులు ప్రజల్లో విశ్వాసం నింపడంలో విఫలమవుతున్నారు. వారిని చూస్తే ఏ తప్పు చేయని సామాన్యులూ భయపడుతున్నారు. ఖరీదైన ప్రాంతంలో ఉన్న గచ్చిబౌలి ఠాణాలోనూ స్టేషనరీ తెచ్చివ్వాలని పోలీసులు అడిగినట్లు ఓ వ్యక్తి మాకు చెప్పారు. ఫిర్యాదు అందిన వెంటనే ప్రాథమిక విచారణ లేకుండా తక్షణం న్యాయం చేయాలని చూస్తారు. పోలీసు చట్టంలోని సెక్షన్ 19... పోలీసు విధులేంటో చెబుతోంది. మీరు వాటిని దాటి కొత్త పాత్రలు పోషిస్తున్నారు. పోలీసుల విధులకు సంబంధించి 2002లోనే ఇదే హైకోర్టు స్పష్టంగా ఉత్తర్వులు జారీ చేసినా పట్టించుకోవడంలేదు. సివిల్ వివాదానికి సంబంధించి ఫిర్యాదు వస్తే సివిల్ కోర్టును ఆశ్రయించాలంటూ సలహా ఇచ్చి పంపాలి. ఈ దావాలో ఎస్‌హెచ్‌వోపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు మేం ఎందుకు ఆదేశాలు జారీ చేయరాదు?” అని ప్రశ్నించారు. ప్రభుత్వ న్యాయవాది సమాధానమిస్తూ... పోలీసులు సివిల్ వివాదంలో జోక్యం చేసుకోరని, ఫిర్యాదు నమోదైనందున చట్టప్రకారం దర్యాప్తు చేస్తారని హామీ ఇచ్చారు. దీంతో న్యాయమూర్తి పిటిషన్‌పై విచారణను మూసివేస్తూ పోలీసులు దాడికి సంబంధించిన క్రిమినల్ కేసుపైనే దర్యాప్తు చేపట్టాలని ఉత్తర్వులిచ్చారు.

# పేర్ని నానిపై అరెస్ట్ వారెంట్..!

- మొదటి పేజీ తరువాయి

శ్రీహర్షలపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఈ కేసులో పేర్ని నాని సాక్షిగా ఉన్నారు. విచారణకు హాజరు కావాలని న్యాయస్థానం ఆయనకు పలుమార్లు ఆదేశించినా, ఆయన కోర్టు వాయిదాలకు గైర్హాజరయ్యారు. దీంతో మచిలీపట్నం కోర్టు న్యాయమూర్తి సీరియస్ అయ్యారు. తదుపరి విచారణకు పేర్ని నానిని హాజరు పరచాలంటూ పోలీసులను ఆదేశిస్తూ అరెస్టు వారెంట్ జారీ చేశారు. తదుపరి విచారణను సెప్టెంబర్ 19వ తేదీకి న్యాయస్థానం వాయిదా వేసింది.

# జనాలను పెట్టి కోడిగుడ్లు, టమాటాలు వేయించాలనుకోవడం దారుణం

ముఖ్యమంత్రి చంద్రబాబు బెదిరింపు రాజకీయాలకు భయపడేది లేదని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. వైసీపీ అధినేత జగన్ పర్యటనలను అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోం దని మండిపడ్డారు. పోలీసుల వేధింపులను తట్టుకోలేక వైసీపీ నేత నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నారని... ఆయన కుటుంబసభ్యులను పరామర్శించేందుకు జగన్ వెళుతుంటే... ప్రభుత్వం పిచ్చి చేష్టలకు దిగుతోందని విమర్శించారు. జగన్ అసలు బయటకే రావద్దన్నట్టుగా పోలీసుల వైఖరి ఉందని అన్నారు.

జగన్ బందోబస్తు ఏర్పాటు బాధ్యత పోలీసులదేనని.... జగన్ పర్యటించొద్దని అనడం కరెక్ట్ కాదని అంబటి చెప్పారు. జగన్ పర్యటనల సందర్భంగా హింస సృష్టించేందుకు చంద్రబాబు, లోకేశ్ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. జనాలను పెట్టి కోడిగుడ్లు, టమాటాలు వేయించాలనుకోవడం దారుణమని అన్నారు. చంద్రబాబు రాజకీయాలను చిన్నప్పటి నుంచి చూస్తున్నామని... ఆయన రాజకీయాలకు తాము భయపడే ప్రసక్తే లేదని చెప్పారు.

# గ్రామదేవతల పండుగ సంబరాలు.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 15.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో కట్ట మైసమ్మ తల్లి.పోచమ్మతల్లి.ఈదమ్మతల్లి. పండుగలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవార్ల ఆలయానికి చేరుకొని బోనాలు ఒడిబియ్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం పలువురు మాట్లాడుతూ గ్రామస్తులందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో చల్లగా ఉండాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు చెరుకు శివయ్య గౌడ్ పైళ్ల ఆనంద్ రెడ్డిమొగిలిపాక నరసింహ ఈతాప రాములు కొండల్ రెడ్డి కొమ్మగాని జంగయ్య మంగ బాలయ్య కాటెపల్లి ఉపేందర్ మంగ జగన్ కవిడే కిష్టయ్య. వెంకట్ రెడ్డి యువకులు.మహిళలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ స్థాయి నుండి నేషనల్ స్థాయి వరకు ఉత్తమ ప్రతిభ.

- కుంగ్ - ఫు కరాటే పోటీలలో రాణిస్తున్న గ్రామీణ విద్యార్థులు.
- స్కూల్ లెవల్ టాటా రత్న కప్ లో న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థుల హవా.



**సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 16:** గ్రామీణ స్థాయి నుండి ఏకంగా నేషనల్ స్థాయిలో పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ చాటుతున్నారు షాద్ నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు కసుకుర్తి రాహుల్,కసుకుర్తి చైతన్య,గౌండ్ల నిత్విక్ గౌడ్ లు..వివరాల్లోకి వెళితే షాద్ నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ కోచ, మాస్టర్స్ బాల్ రాజ్ శిష్యరికంలో రాటుడదేలిన అహ్మద్ ఖాన్ ( బ్రూస్లీ )ఆధ్వర్యంలో శిక్షణ పొందుతూ ప్రతి ఈవెంట్ లో పాల్గొంటు డివిజన్ స్థాయి,జిల్లా స్థాయి నుండి ఏకంగా నేషనల్ స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొని అనేక పథకాలు పొందటమే కాకుండా షిల్డ్ లు సన్మానాలు పొందటం జరిగింది.ఇటీవలే నేషనల్ ఛాంపియన్ లో కూడా పాల్గొని బంగారు పథకాలు కూడా పొందారు.ఇందులో ముఖ్యంగా అన్నదమ్ములు రాహుల్,చైతన్య లు,వీరితో పాటు గౌండ్ల నిత్విక్ గౌడ్ లు ఇటీవల నిర్వహించిన తెలంగాణ ఛాంపియన్ స్కూల్ లెవల్ టాటా రత్న కప్ లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచడం తో పాటు నిర్వాహకులు,స్కూల్స్,టీచర్స్,పేరెంట్స్ తోటి పోటి దారుల హృదయాల్లో చోటు సంపాదించారు.ఉత్తమంగా తీర్చిదిద్దిన మాస్టర్ అహ్మద్ ఖాన్ ను ట్రైనర్ బాల్ రాజ్,పేరెంట్స్,ఉపాధ్యాయులు,విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు,విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,కుంపు కరాటే విద్య నేర్చుకోవడం వల్ల విద్యార్థులు,మానసికంగా,శారీరకంగా,ఆత్మస్థైర్యం కోల్పోకుండా మనోధైర్యంగా ఉంటారనితెలిపారు.అదేవిధంగా,విద్యార్థినికి శిక్షణ ఇచ్చినటువంటి న్యూ పవర్ కుంగ్-ఫు అహ్మద్ ఖాన్ లను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నారు...



**సి కే న్యూస్ :** మాజీ మంత్రి హరీష్ రావు కలిసిన తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం ....





- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- రాబోయే మూడున్నర సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తాం
- నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, లబ్ధిదారుని ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రివర్యులు పొంగులేటి, పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -16:** పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

సోమవారం మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు.

గువ్వలగూడెం గ్రామం ఎస్సీ ప్రాంతంలో 30 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, గ్రామంలోని రావెళ్ల భూలక్ష్మి నరేష్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మంత్రి జిల్లా కలెక్టర్ తో కలిసి భూమి పూజ నిర్వహించి దంపతులకు కొత్తబట్టలు అందించారు. గ్రామంలో ఇంటి ముందు అడ్డంగా ఉన్న విద్యుత్ పోల్ తరలించాలని మంత్రి విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.

అనంతరం కోరట్లగూడెం గ్రామంలో షుగర్ ఫ్యాక్టరీ రోడ్ నుండి పాత కోరట్లగూడెం వరకు 2 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి, మోటాపురం గ్రామంలో మోటాపురం నుండి జీళ్లచెరువు ఆర్ అండ్ బి రోడ్డు వరకు 4 కోట్ల 40 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. కోరట్లగూడెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ పాల్గోన్నారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గువ్వలగూడెం గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు 75 లక్షల రూపాయలు, లింక్ రోడ్డు నిర్మాణ పనులకు 13.5 కోట్ల రూపాయలు, మొత్తం దాదాపు 14 కోట్ల 25 లక్షలు రూపాయలను వివిధ రూపాల్లో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన ప్రభుత్వం పేదవాడి కన్నీరు తుడిచే విధంగా, పేదవాడికి అండగా, పేదవాడికి సహాయం చేసే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకొని రావడం జరిగిందని అన్నారు.

200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్, పేదోడికి జబ్బు చేస్తే 10 లక్షల రూపాయల వరకు మెరుగైన వైద్యం అందించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్యక్రమం, ఆడబిడ్డలు ఎంత దూరం ప్రయాణం చేసినా ఉచితంగా బస్సులో ఒక్క రూపాయి చార్జీ లేకుండా ఉచిత బస్సు సౌకర్యం, ఆనాటి ప్రభుత్వం పది సంవత్సరాలలో 17 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తే మన ఇందిరమ్మ ప్రభుత్వం 10 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందని అన్నారు.

మన ప్రభుత్వం రైతులకు సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అదనంగా అందిస్తున్నదని, ఉగాది నుండి పేదలకు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నదని, గత పది సంవత్సరాల్లో కొత్త రేషన్ కార్డు గాని కొత్త పేర్లు రేషన్ కార్డులో చేర్చడం కానీ జరగలేదని, మన ఇందిరమ్మ ప్రభుత్వంలో మంజూరు చేసుకున్నామని అన్నారు.

ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఇల్లు అంటేనే ఇందిరమ్మ ప్రభుత్వం అని, అటువంటిది మొదట విడత రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్ళు 22 వేల 500 కోట్ల రూపాయలతో అద్భుతంగా ప్రతి నియోజక వర్గానికి 3 వేల 500 ఇల్లు ఇచ్చామని, గువ్వలగూడెంలో ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేసుకుంటున్నామని అన్నారు.

గ్రామాలలో ఇల్లు ఇవ్వాల్సిన అర్హులైన వాళ్ళు మిగిలి ఉన్నారని, వారికి ఇల్లు రాలేదని బాధపడాల్సిన అవసరం లేదని, రాబోయే మూడున్నర సంవత్సరాలలో నాలుగున్నర లక్షలతో కలిపి 20 లక్షల ఇందిరమ్మ ఇల్లు కట్టాలన్నదే మన ప్రభుత్వం యొక్క ఆలోచనని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటి కార్యక్రమానికి హాజరు కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాను అభివృద్ధి లో మరింత ముందుకు తీసుకుని వెళ్తామని చెప్పారు.

ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి., విద్యుత్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి...







- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ట్విట్టర్, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా సత్వరమే పరిష్కరించాలి
- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -16:** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి అర్జీలను స్వీకరించారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలని, నిబంధనల ప్రకారం మనం ఏదైనా దరఖాస్తు పరిష్కారం చేయలేని సమయంలో కారణాలు తెలియజేస్తూ స్పష్టమైన సమాధానం ఇవ్వాలని అన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను జిల్లా అధికారులు పక్కాగా ట్రాక్ చేయాలని, మండలాల పరిధి నుంచి వచ్చే సమాధానాలు ఎలా ఉంటున్నాయో క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం కావాలని అన్నారు. ట్విట్టర్, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి దరఖాస్తులను ఆన్ లైన్ చేస్తూ ట్రాక్ చేయాలని, ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, అత్యవసర పరిస్థితుల్లో రాలేని పక్షంలో ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ప్రతి సోమవారం నాడు ప్రజావాణి తర్వాత వివిధ శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో చాలా మంచి స్టాఫ్ ఉందని, భవిష్యత్తులో మంచి పని తీరు కొనసాగించాలని అన్నారు.

వేంసూర్ మండలం బీరపల్లి గ్రామ ప్రజలు తమ గ్రామంలో ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం జరుగుతుందని, వాటిని వెంటనే నిలిపివేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వేంసూరు మండలం తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకొని రిపోర్ట్ సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఖమ్మం నగరం శ్రీరామ్ హిల్స్ ప్రాంతానికి చెందిన వనమా ఉషారాణి ధంసలాపురం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 194 లో 2 ఎకరాల వ్యవసాయ భూమి 2008 లో రిజిస్ట్రేషన్ చేసుకున్నానని, ఆ భూమిని ఇతరులు ఆక్రమించారని, భూ భారతి చట్టం ప్రకారం ఆ పట్టా పాస్ పుస్తకం రద్దు చేసి తన పేరున పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు నిబంధనల ప్రకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఖమ్మం నగరం బొక్కల గడ్డ 47వ డివిజన్ కు చెందిన చాట్ల సునీత తాను 15 సంవత్సరాలుగా కిరాయి ఇండ్లలో ఉంటున్నానని తనకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

వేంసూర్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన ప్రొద్దుటూరు నాగేశ్వర రావు తమ పంట పొలాలకు రామన్న చెరువు అలుగు నీటినీ మళ్ళింపు చేసి నష్టం చేస్తున్నారని, నష్టం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి ఆకాంక్ష నెరవేర్చెందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పెండింగ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ఏడు రోజుల్లో పూర్తి
- ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో బఫర్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల వివరాలు సేకరణ
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా కేటాయించాలి
- ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -16:** పేదల సొంతింటి ఆకాంక్ష నెరవేర్చెందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై అసెంబ్లీ నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి స్థాయిలో మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి మండలం, గ్రామానికి మొదటి విడతలో కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల సంఖ్య ప్రకారం, లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఇందిరమ్మ కమీటిలను ఫాలో అప్ అవుతూ, బఫర్ సంఖ్యతో కలిపి లబ్దిదారుల జాబితా తెప్పించుకోవాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీల నుంచి వచ్చిన జాబితాను మరోసారి ధృవీకరణ చేసి ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. పెండింగ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక, ప్రొసిడింగ్స్ పంపిణీ ప్రక్రియ వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మంత్రుల ఆదేశాల మేరకు 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపికతో పాటు లబ్ధిదారుల వివరాలు సేకరించి బఫర్ జాబితా రూపొందించాలని అన్నారు.

ఖమ్మం జిల్లాలో లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా పూర్తి చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల రిపోర్ట్ అందించాలని అన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ సిస్టం ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు.

అర్హులైన నిరుపేదలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు చేరాలని, గతంలో లబ్దిదారులను కేటాయించని వాటికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ కమిటీ నుంచి లిస్ట్ తీసుకుని అధికారులు వెరిఫై చేసి లబ్దిదారుల ఎంపిక చేయాలని అన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు.

ఖమ్మం జిల్లాలో నిర్మాణం పురోగతిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసేందుకు అవసరమైన నిధుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వీటిని సొంత భూమి లేని నిరుపేదలకు కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల క్రింద నిధులు మంజూరు చేసి పూర్తి చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.

సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ పైలెట్ గ్రామాలలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 500 పైగా గ్రౌండ్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో దీక్షా రైనా, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ లు జి. నరసింహారావు, ఎల్. రాజేందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు నిలయాలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలే....

- వాజేడు ఎస్సై: జక్కుల సతీష్



**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి: షేక్ రహీమ్.** గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేయబడిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులు ఎంతో అదృష్టవంతులని , ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎంతో అనుభవం గల, ప్రతిభావంతులైన ఉపన్యాసకులు, విద్యాబోధన చేస్తున్నారని, వాజేడు ఎస్సై జక్కుల సతీష్ అన్నారు, సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన విద్యార్థులకు స్వాగతం పలికే బ్యానర్లను పాంప్లెంట్లను ఆయన ఆవిష్కరించారు, 23 సంవత్సరాల ప్రస్థానం గల ప్రభుత్వ కళాశాలను వాజేడు మండల వాసులంతా పదిలపరుచుకోవాలని, ఈ మండల విద్యార్థులను ఈ కళాశాలలో చేర్పించడానికి అందరూ ముందుకు రావాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు,

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె .విజయకుమార్, ఉపన్యాసకులు డా: అమ్మిన శ్రీనివాస రాజు, గజ్జి శ్రీనయ్య, దుమాల నర్సింగరావు, బోదె బోయిన ఆదిలక్ష్మి, కాసాని రాజు, భూక్యారాజు, పోతురాజు కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్లినికల్ శిక్షణ కొరకు జూన్ 28లోగా దరఖాస్తు చేసుకోవాలి.......

- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -16:** ఇంటర్మీడియట్ ఎం.ఎల్.టి. ఒకేషనల్ కోర్సులో మార్చి 2020 నుండి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణ ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, తిరుమలాయపాలెం, మధిర, వైరా ఏరియా ఆసుపత్రులలో అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. రవి బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు తమ బయోడేటా ఫారంతో పాటు పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామ కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జత పరిచి, కలెక్టర్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూన్ 28 లోగా అందజేయాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉద్యోగాల పేరుతో సౌదా కంపెనీ నిర్వహిస్తున్న ఉద్యోగ నియమకాల ప్రక్రియ.

- నిలిపివేయాలని సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేపీసీ వినతిపత్రం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 16,** గత నాలుగు రోజులుగా కొత్తగూడెంలో సింగరేణి వీకే ఓసి పేరుతో సౌదా కంపెనీ నిర్వహిస్తున్న సింగరేణి ఓబికి డ్రైవర్స్ ఆపరేటర్స్ హెల్పర్లు సూపర్వైజర్లు కావాలని ఉద్యోగాల ప్రక్రియ ప్రైవేటు యజమాన్యల రూపంలో తీసుకుంటుందనీ తక్షణమే ఈ నియామకాల ప్రక్రియను ఆపాలని కోరుతూ సోమవారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేపీసీ సమావేశం ఐ ఎఫ్ టి యు కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎన్ సంజీవ్,శివ,మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి సి నాయకులు ఆల్బర్ట్, హెచ్ఎంఎస్ నాయకులు గడిపల్లి కృష్ణ ప్రసాద్, సిఐటియు భూక్య రమేష్ ఐ ఎఫ్ టి యు గౌని నాగేశ్వరరావు టియుసిఐ సతీష్ టి ఎన్ టి యు సి రవి గౌడ్ బి ఎం ఎస్ రఘు ప్రసంగిస్తూ ఇలా బయోడేటా స్వీకరించి ఈ సౌదా కంపెనీకి ఎలాంటి రిజిస్ట్రేషన్ నెంబర్ లేదు ఆ కంపెనీ నుంచి ఒక రెస్పాన్సిబిలిటీ ఉన్నటువంటి వ్యక్తి కూడా ఇక్కడ లేదు దీనితో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి గతంలో అనేక కంపెనీలు ఆయా ఓబి లలోనే కార్మికులను ఇంటర్వ్యూ చేసి తీసుకునేది కానీ అందుకు విరుద్ధంగా ఈ సౌధ కంపెనీ నిర్వహిస్తున్న బయోడేటా ఇంటర్వ్యూల ఉద్యోగాల నియమకాల విషయంలో అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్నాం. 600 మంది కార్మికులు గత ఓసీ లో పనిచేశారు.ఇప్పుడు కొత్తగా సౌదా కంపెనీ అవి విస్మరించి సింగరేణి బి-రిజిస్టర్ చూడకుండా కొత్తగా బయోడేటాలు ఇంటర్వ్యూలు స్వీకరించడంలో అంతర్వేమిటో అర్థం కావడం లేదు.తక్షణమే సింగరేణి యాజమాన్యం జోక్యం చేసుకొని ఈ సౌదా నిర్వహిస్తున్న ఉద్యోగాల ప్రక్రియను నిలిపివేయాలని సింగరేణి బి-రిజిస్టర్ ప్రకారం పాత వారికి ఉద్యోగాలు ఇప్పించాలని సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేపీసీగా సౌదా కంపెనీ ఆఫీస్ నందు వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో జేపీసీ నాయకులు చిన్ని, ఆంజనేయులు, శివ, మోహన్, వాసు, దినేష్ గౌడ్, అశోక్ , శ్రీనివాస్, ఆసిఫ్, ఎం రవి, అఫీతుల, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలలో విద్యాభివృద్ధి జరగాలి....



212 బెటాలియన్ ఆధ్వర్యంలో ఆదివాసి ప్రజలకు చేయూత.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 16,** గిరిజన ప్రజలు విద్యను అభ్యసించి సమాజంలో జరుగుతున్న మార్పులను గుర్తించి ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ కోరారు. సోమవారం సివిక్ యాక్షన్ ప్రోగ్రాం కింద పలు గిరిజన గ్రామాలకు దుప్పట్లు చీరలు టెలివిజన్ రేడియోలతో పాటు వాటర్ ట్యాంకులను 2012 బెటాలియన్ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రజలు పట్టణాలతో అనుసంధానం అవ్వాలని ఆర్థికంగా అభివృద్ధి జరగాలని కోరారు. సిఆర్పిఎఫ్ పోలీసులకు ఆదివాసి ప్రజలకు మధ్యలో ఉన్న అనుమానాలను గుర్తించేస్తూ వారి మధ్య పెంచేందుకు సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆదివాసి గ్రామాల అభివృద్ధికి బెటాలియన్ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ ఆఫీసర్స్ మనోజ్ కుమార్ రోహిత్ శుక్ల తదితరులు పాల్గొన్నారు.

# అమాయక రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాల ను విక్రయించే వారిపై ఉక్కు పాదం మోపాలి.

- అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి.
- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 16,** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా ఎస్పీ కార్యాలయ లోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారుల తో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్ల పై తిరుగుతూ ప్రజలకు అందుబాటు లో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధి లోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.వర్షాకాలంలో అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని ఇన్స్పెక్టర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# దళితుల భూకబ్జాకు పాల్పడుతున్న నిందితులను అరెస్టు చేయాలి

డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్



**జూన్ 16 ( సీ కే న్యూస్) చేగుంట:** దళితుల భూ కబ్జా కు పాల్పడుతున్న నిందితులను అరెస్టు చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తూప్రాన్ డిఎస్పి ని ఆదేశించారు. సోమవారంనాడు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కార్యాలయం లో చైర్మన్ బక్కి వెంకటయ్యను డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ అధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఇందుకు స్పందించి న చైర్మన్ తూప్రాన్ డిఎస్పి కి పొన్ చేసి చేగుంట మండలం పొలం పల్లి లో సర్వే నెంబర్ 218 లో అర ఎకరం భూమి అమ్మిన వారె తిరిగి భూ కబ్జాకు పాల్పడి అక్రమంగా సెల్ టవర్ ను ఏర్పాటు చెసిన వారి పై చర్యలు తీసుకొవాలని అదేశించారు.నిందితుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసినందున నిందితుల పై చర్యలు తీసుకొవాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో దళిర నాయకులు సామాల అశోక్, కొండి స్వామి లు పాల్గొన్నారు

# రైతు పెట్టుబడి సాయం రైతు భరోసా నిధులు విడుదల

- ముఖ్యమంత్రి మరియు మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపిన
- వెంకట్ రాంరెడ్డి ఫరూక్ నగర్ మాజీ జెడ్పిటిసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం షాద్ నగర్ అధ్యక్షులు



**సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 16:** గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఏనుమల రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర మంత్రివర్యులు అందరు కలిసి ఈరోజుతెలంగాణ రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేసినారు. రైతులకు ఇది సరైన సమయం కావున ఇప్పుడు పెట్టుబడికి రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేసినందుకు మా షాద్ నగర్ రైతుల అందరి తరపున గౌరవ ముఖ్యమంత్రి మరియు మంత్రివర్గానికి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# ప్రశాంతంగా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు.

- ఎనిమిది ఓట్ల మెజారిటీతో అధ్యక్షునిగా అనిల్ కుమార్ ఎన్నిక.
- అభినందించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 16,కొత్తగూడెం : రాజకీయ జోక్యం, వివాదాలు అసోసియేషన్ ఎన్నికల నిర్వహణకు అడ్డంకిగా మారడంతో స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని ప్రేత్యేక చొరవతో ఎట్టకేలకు సోమవారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా నియమించ బడిన ప్రభుత్వ సొసైటీ అధికారి పర్యవేక్షణలో పట్టణంలోని ఇండియన్ మెడికల్ అస్సోసిల్ హాల్లో ఉత్కంఠభరితంగా ది సింగరేణి టిప్పర్స్ అండ్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. అసోసియేషన్ అధ్యక్ష పదవికోసం జరిగిన ఎన్నికల్లో బూర్గుల అనిల్ కుమార్ 8 ఓట్ల మెజారిటీతో తానంగి రవికుమార్ పై గెలుపొందారు. మొత్తం 112 ఓట్లకు గాను 109 ఓట్లు పోలవగా ఒక ఓటు చెల్లలేదు. అధ్యక్షుడిగా ఎన్నికైన అనిల్ కుమారుకు 58 ఓట్లు పోలయ్యాయి, రెండో స్థానంలో నిలిచినా తానంగి రవికుమారుకు 50 ఓట్లు పోలయ్యాయి. అనిల్ కుమార్ అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించి ధ్రువపత్రం అందజేశారు, రెండేళ్లపాటు అసోసియేషన్ అధ్యక్షుడిగా అనిల్ కుమార్ కొనసాగనున్నారు.

సమిష్టి నిర్ణయాలతో కార్యకలాపాలు నిర్వహించాలి.

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.

సభ్యుల అందరి ఆమోదం, సమిష్టి నిర్ణయాలతో లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యకలాపాలు నిర్వహించుకోవాలని, ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిస్కారంకోసం కలిసికట్టుగా కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. అధక్షునిగా ఎన్నికైన అనిల్ కుమార్, రెండో స్థానంలో నిలిచిన రవికుమార్ తమ మద్దతుదారులతో సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో మర్యాద పూర్వకంగా కలిశారు. అనిల్ కుమారుని, రవి కుమారును పూలమాల, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. గెలుపొందిన రవికుమారుకు శుభాకాంక్షలు తెలిపారు. గెలుపోటములు ఎన్నికలవరకే పరిమితం చేసి పరస్పర సహకారంతో అస్సోసియేషనును ముందుకు తీసుకుపోవాలని, ఎలాంటి సమస్యలున్నా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యపద్ధతిలో ఎన్నికలు జరిగాయని, ఎలాంటి రాజకీయ ప్రమేయంలోకుండా స్వయం ప్రతిపత్తితో అస్సోసియేషన్ను నడిపించాలని, ఆర్థిక లావాదేవీల విషయంలో ఎలాంటి అవినీతికి తవ్వొద్దని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు గానగళ్ల వీరస్వామి, రుద్రంపూర్ సిపిఐ శాఖా కార్యదర్శి తోట రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట్ మండల కేంద్రంలో వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపనకై భూమి పూజా


- పాల్గొన్న మాజీ జెడ్పిటిసి ఆంధ్ర విశాల శ్రావణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల రజక సంఘం నాయకులు



సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 16:కేశంపేట్ మండల కేంద్రంలో వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపనకై భూమి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తాంంద్ర విశాల శ్రావణ్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, నాయకులు బిస కరుణాకర్ రెడ్డి , యెన్నం శ్రీధర్ రెడ్డి, లంకాల సురేష్ రెడ్డి , వై. గిరి యాదవ్ , యస్. రూప్లా నాయక్ , శ్రీకాంత్ రెడ్డి, కడ్తాల శ్రీధర్, నర్సింహా, శ్రీను, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# జై సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జగదంబ మేరామ మాత నూతన దేవాలయ నిర్మాణానికి భారీ విరాళం

సీనియర్ నాయకులు సక్రు నాయక్ ఆధ్వర్యంలో 1,01025,రూపాయలు విరాళం






సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 16: షాద్ నగర్ నియోజకవర్గ వెంకన్నగూడ తాండ వాసులు పాత్లావత్ రామ్ చందర్ నాయక్ మనవాళ్లు పి. దేవులా నాయక్ పి.సక్రు నాయక్ కుమారులు పి.రమేష్ నాయక్ పి. అమర్ సింగ్ నాయక్ అమెరికాలో పై చదువులు చదువుతు గుడి నిర్మాణానికి దేవాలయ కమిటీ చైర్మన్ పి. టోపియా లక్ష్మణ్ నాయక్ వైస్ చైర్మన్ పి. రాములు కిష్టా నాయక్ మరియు కమిటీ సభ్యులు సమక్షంలో గుడి నిర్మాణమునకు విరాళంగా 1,0,1025 ఒక లక్ష ఒక వెయ్యి 25 రూపాయలు అందజేశారు వారికి జగదంబా మాత సేవాలాల్ కృప ఎల్లవేళలా ఉండును గాక జై సేవాలాల్ జై జగదంబ మాత ఈ కార్యక్రమంలో ఇంక గ్రామస్తులు బావోజి మాన్యా నాయక్ బాబూజీ సక్రు నాయక్ పి. రాములు లచ్చునాయక్ బి. రాములు పి. బద్రు పి. వాల్యి పీ. ఇక్క పి. దేశ్యా ఎం.వాస్యా పి.రాగ్యి ఎస్. నర్సియా పి కిషన్ పిద పీ. లింగ్యి చిన్నంబ్రు పీ. తుల ఎస్ అర్జున్ కే. మేఘనాథ్ ఎస్. సంతోష్ పి. కిషన్ పి. తుల్చయ పి. రవి పి. రెడ్యి సేవ్య పి. బాబు నాయక్ పాల్గొన్నారు జై సేవాలాల్ జై జగదాంబ జై తపశ్రీ రామ్ రావు మహారాజ్ తరపున ధన్యవాదాలు తెలిపారు

# కేంద్ర మంత్రి చౌదరి జయంతు సింగ్ గారిని గౌరవం పూర్వకంగా కలిసిన రైతు సంక్షేమ సంఘం సభ్యులు.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 16.గత ఐదు సంవత్సరాల యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ .

ఆరోగ్యకరమైన నవ సమాజం నిర్మించాలని రైతు సంక్షేమ సేవా సంఘం అహర్నిశలు రైతుల సంక్షేమం గురించి పని చేస్తున్న సంఘాన్ని కేంద్ర మంత్రివర్యులు చౌదరి జయంత్ సింగ్ గారి దృష్టికి వెళ్లడంతో వారు ఈరోజు హైదరాబాదు వచ్చిన సందర్భంగా సంఘ సభ్యులకు ఆహ్వానించి సంఘ ముఖ్య ఉద్దేశం తెలుసుకొని అభినందించారు ఈ సందర్భంగా రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ సంఘ సభ్యులతో కలిసి మాజీ భారత ప్రధాని గౌరవ చౌదరి చరణ్ సింగ్ గారి జ్ఞాపకార్థం ఒక జ్ఞాపక మంత్రి గారికి బహుకరించారు ముఖ్యంగా రైతు బాగుంటే దేశం బాగుంటది ప్రజలు బాగుంటరు ఆహారంతోనే ఆరోగ్య పూర్వీకులు పండించిన పంటలు పండిస్తూ ప్రకృతిని ప్రజలను కాపాడాలని మన తెలుగు రెండు రాష్ట్రాలలో సంఘం బలోపేతం చేస్తూ ముందుకు వెళ్తుందని తెలిపారు ఈ సంఘానికి కేంద్ర మంత్రివర్యులు నా సంపూర్ణ సహకారము ఉంటాదని హామీ ఇచ్చారు మంత్రిగారి చేతుల ఉన్న స్కిట్ డెవలప్మెంట్ ద్వారా నిరుపేదలకు దళితులకు అట్టడుగు వర్గాలకు ఆర్థికంగా ఎదగనికి నా వంతు సహకారం ఉంటదని కేంద్ర మంత్రివర్యులు చౌదరి జయంత్ సింగ్ గారు హామీ ఇచ్చారు వారిని కలవడం మన సంక్షేమ సంఘం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతాదని సంఘ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ వి అశోక్ గౌడ్ గొర్ల శ్రీనివాస్ యాదవ్ వి



విశ్వనాథ్ ఎం ఆగమయ్య ముదిరాజ్ ఆర్ బలరాం యాదవ్ బి శ్రీనివాస్ గౌడ్ హరికృష్ణ ఆంజనేయులు హుస్సేన్ బంగారు యాదవ్ శ్రీనివాస్ టి రమేష్ నేత యాదగిరి గౌడ్ మధు యాదవ్ అభిరామ్ తదితరులు పాల్గొన్నారు

# యోగాసనాలు ఆరోగ్యానికి సోపానాలు.

- డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 16,

అంతర్జాతీయ యోగా దినోత్సవం 2025ని పురస్కరించు కొని డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ ముఖ్య అతిదీగా పాల్గొనగ, జనరల్ మేనేజర్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ సందర్భంగా డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్, ఆదేశానుసారం మణుగూరు ఏరియాలో యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడమే కాక యోగా సాధన వల్ల కలిగే ప్రయోజనాల పట్ల ఉద్యోగుల్లో, వారి కుటుంబ సభ్యుల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.

ఈ రోజుల్లో ఎవరికి ఎలాంటి జబ్బు చేసిన ఆసుపత్రుల చుట్టూ తిరగటం అలువాటుగా మారింది. యోగా సాధన వల్ల కూడా చాలా రకాల జబ్బులు నయం చేసుకోవచ్చు అని శాస్త్రీయంగా నిరూపించబడినది. నేడు మనం అనేక రకాల ఒత్తిళ్లను, సమస్యలను ఎదుర్కుంటున్నము. యోగా సాధన శారీరిక రుగ్మతలనీ దూరం చేస్తుంది. జీర్ణ వ్యవస్తను మెరుగుపరుస్తుంది. శారీరిక బరువుని నియంత్రిస్తుంది. అలసటను తగ్గిస్తుంది. చేసే పని పట్ల ఏకాగ్రత, నూతనోత్సాహం పెంచుతుంది. మొత్తంగా యోగా ఆరోగ్యాన్ని, ఫిజికల్ ఫిట్ నేస్స్ ని సిద్ధింప చేస్తుంది. యోగా ప్రక్రియలో ప్రతి ఒక్క ఆసనం ఆరోగ్యానికి సోపానం.



కాబట్టి సింగరేణియులు, వారి కుటుంబ సభ్యులు మరియు పురజనులందరు ప్రతి రోజు ఓ గంట సమయాన్ని యోగాసనాలకి కేటాయిస్తూ తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవలసినదిగా సూచించడమైనది. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరి చేత యోగా గురువు జే. సాంబశివరావు యోగాసనాలు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏజిఎం (ఐఈడి) కే వెంకట్ రావు , డిజిఎం (ఫైనాన్స్) ఎం. అనురాధా, డిజిఎం(ఐఈ) సిహెచ్ సీత రాంబాబు , క్వాలిటీ విభాగం హెచ్డి నాగ రమేష్ , డివై.ఎస్ఈ (సివిల్) బివివిఎన్ పాత్రుడు , సీనియర్ పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్, వి రామేశ్వర రావు, మేనేజర్(ఐటి) సాయిల సురేశ్ , డివై. ఎస్ఈ (సివిల్) డివిఎస్ఎన్ ప్రవీణ్, ఇతర అధికారులు మినిస్ట్రియల్ స్టాఫ్, జిఎం ఆఫీస్ సిబ్బంది. ఎస్సి హై స్కూల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార విస్తరణ ప్రాజెక్టుల్లో మరింత వేగం పెరగాలి.

- సోలార్, పవన, జియో థర్మల్ విద్యుత్తు, బొగ్గు నుంచి కెమికల్స్ పై ప్రత్యేక సమీక్ష.
- పనులు మందకొడిగా సాగితే ఉపేక్షించేది లేదు
- అన్ని విభాగాల అధిపతులకు సీఎండీ ఎన్. బలరామ్ హెచ్చరిక.
- 28 రకాల విస్తరణ ప్రతిపాదనలపై సుదీర్ఘంగా సమీక్షించిన చైర్మన్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 16 ,సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టిన ప్రాజెక్టులను, పనులను మరింత వేగవంతంగా నిర్వహించాలని, మందకొడిగా పనులు కొనసాగితే ఉపేక్షించేది లేదని సీఎండీ ఎన్. బలరామ్ వివిధ విభాగాల అధికారులను హెచ్చరించారు.

హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి సోమవారం నిర్వహించిన వీడియో సమావేశంలో సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టిన సోలార్ విద్యుత్, పవన విద్యుత్, బ్యాటరీ స్టోరేజ్, జియో థర్మల్ విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, కీలక ఖనిజాల ఉత్పత్తి, జాయింట్ వెంచర్ల ఏర్పాటు, కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ, సర్ఫేస్ కోల్ గ్యాసిఫికేషన్, భూగర్భ గనుల్లో కోల్ గ్యాసిఫికేషన్ తదితర 28 రకాల ప్రాజెక్టులు, పనులపై ఆయన సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.

కొన్ని ప్రాజెక్టుల పై ఇప్పటికే ప్రాథమిక అవగాహనకు రావడం, కొన్ని పనుల పట్ల ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగిందని, మరికొన్ని పనుల పై ఏజెన్సీల ద్వారా అధ్యయనం జరుగుతుందని, సింగరేణి సంస్థకు ఈ వ్యాపార విస్తరణ చర్యలు ఎంతో అవసరం కనుక ఈ పనులను మరింత వేగవంతంగా నిర్వహించాలని ఆయన కోరారు. వివిధ విభాగాల వారు తమకు కేటాయించిన పనులపై వివరించగా ఆయన పనులలో జరుగుతున్న జాప్యంపై అసహనం




వ్యక్తం చేశారు. మరో 10 రోజులకల్లా ప్రతీ పనిలో ప్రగతి కనిపించాలన్నారు. ఇకపై ప్రతీ వారం బొగ్గు ఉత్పత్తి పైనే కాకుండా ప్రత్యేకంగా వ్యాపార విస్తరణ ప్రాజెక్టులపై సమీక్ష ఉంటుందని స్పష్టంచేశారు.

సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు కూడా సింగరేణి వ్యాపార విస్తరణ చర్యల పట్ల సానుకూల ధోరణితో ఉన్నాయని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వ్యాపార విస్తరణ చర్యలు త్వరగా అమలులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సమావేశంలో ఇంకా కేంద్ర ప్రభుత్వ ఆదేశం మేరకు కార్యాలయాలు, క్వార్టర్ల పైన చేపట్టాల్సిన రూఫ్ టాప్ సోలార్ పవర్ గురించి, కోల్ వాషరీల ఏర్పాటు, హైడ్రాలిక్ కన్వేయర్ల ఏర్పాటు వంటి విషయాలపై లోతుగా చర్చించారు. సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్య నారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని, ఇంకా జీఎం సి.పి.పి ఎ.మనోహర్, జీఎం మార్కెటింగ్ ఎన్. వి.రాజశేఖర్ రావు, సింగరేణి థర్మల్ పవర్, సోలార్ పవర్, రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్, సింగరేణి సివిల్, బిజినెస్ డెవలప్ మెంట్, తదితర 20 శాఖల జనరల్ మేనేజర్లు కూడా పాల్గొన్నారు.

# షాద్ నగర్ టౌన్ బీసీ సేన టౌన్ అధ్యక్షులు భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో మూడో వార్డు లో మహిళ కమిటీ ఏర్పాటు



సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 16:షాద్ నగర్ టౌన్ బీసీ కమిటీ అధ్యక్షులు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ షాద్నగర్ టౌన్ లో బీసీ కమిటీ చేస్తానని ప్రతి మహిళా ముందుకు రావాలని 75 సంవత్సరాలుగా వెనుకంజలో ఉన్న మనం ఇప్పుడైనా ముందుకు వచ్చి సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని మహిళలందరినీ మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి మహిళకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ

ఈ కార్యక్రమం విచ్చేసిన పెద్దలు అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ఫరూక్నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ టౌన్ ప్రధాన కార్యదర్శి బాలమణి నందిగామ ఉపాధ్యక్షులు నర్సింలు మరియు మహిళలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

మహిళా కమిటీ

ఆధ్యక్షురాలు :- జి.వినోద గౌడ్

ప్రధాన కార్యదర్శి:- కే.పదర్యక్రమురి

ఉపాధ్యక్షురాలు !- స్వాతి (పద్మశాలి) ఇసనగారి స్వాతి

కార్యదర్శి :- పాలాది స్రవంతి

సహాయకార్యదర్శి :- ఇసనగారి నవనాశ

కోశాధి కారి '- కమ్మరి సుమతి చారీ

# రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 16. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు రైతు నేస్తం కార్యక్రమం మరియు రైతు భరోసా కార్యక్రమం గురించి రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు వెయ్యి 31 రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినారు అని యూనిట్లను గౌరవ ముఖ్యమంత్రి గారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారని అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు రెవెన్యూ శాఖ మంత్రి గారు రైతులతో నేరుగా తమ సందేశాన్ని మరియు రైతు నేస్తం సందేశాన్ని తన ప్రాముఖ్యతను రైతులకు వివరిస్తూ మాట్లాడినారని అదేవిధంగా వానకాలం రైతు భరోసా కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారని రైతులు మరియు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి ఎక్కువ హాజరై దిగ్విజయం చేసినందుకు రైతులకు ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు స్థానిక ఎమ్మార్వో తెలిపినారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బీమా నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మండల నాయకులు సహదేవు బద్దం సంజీవరెడ్డి వంగాల వెంకన్న ప్రతి గ్రామం నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

**రోజా "షో" కు పేకప్ చెప్పేయలనుకుంటున్నారా?**

# కేసు రెడీ అవుతుందా?

మాజీ మంత్రి ఆర్కే రోజా మళ్లీ రాజకీయంగా యాక్టివ్ అయ్యారు. నగరిలోనే కాకుండా ఆమె కూటమి ప్రభుత్వంపై పెద్దయెత్తున విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆర్కే రోజాపై ఇప్పటికే నమోదయిన కేసులను పోలీసులు వేగంగా పరిశీలిస్తున్నారని సమాచారం. టీడీపీ నుంచి వైసీపీలోకి వచ్చిన ఆర్కే రోజా నగరి నియోజకవర్గంలో రెండు సార్లు విజయం సాధించారు. మూడోసారి మాత్రం 2024 ఎన్నికల్లో గాలి భాను ప్రకాష్ చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత కొద్ది రోజులు రోజా మౌనంగానే ఉన్నారు. ఈ మధ్య కొన్ని బుల్లి తెర షోలలో కూడా ఆర్కే రోజా పాల్గొంటున్నారు. ఇదే సమయంలో వైసీపీకి వాయిస్ గా మారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లపై విమర్శలు చేస్తున్నారు.

**చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని...**

దీంతో ఆర్కే రోజా టీడీపీ హిట్ లిస్ట్ లో చేరిపోయారంటున్నారు.రోజా చేస్తున్న వ్యాఖ్యల పట్ల కూటమి సర్కార్ సీరియస్ గానే ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే ఆర్కే రోజాపై నమోదయిన కేసులను పరిశీలించాలని పోలీసులకు ఆదేశాలు పాలకుల నుంచి వెళ్లినట్లు తెలిసింది. మహిళ అయినంత మాత్రాన అవినీతి చేస్తే ఊరుకోవద్దని, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు వెళ్లడంతో ప్రస్తుతం ఆర్కే రోజా చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు తెలిసింది. అందిన సమాచారం మేరకు ఆమెపై నమోదయిన కేసులను పరిశీలించి నోటీసులు ఇచ్చి విచారణకు కూడా పిలిచేందుకు పోలీసు అధికారులు సిద్ధమవుతున్నారని విశ్వసనీయంగా తెలుస్తోంది.

**మంత్రిగా ఉన్న సమయంలో...**

ఆర్కే రోజా వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తొలి రెండున్నరేళ్లు ఏపీఐఐసీ కార్పొరేషన్ ఛైర్మన్ గా పనిచేసి తర్వాత టూరిజం, క్రీడల శాఖ మంత్రిగా పదవి బాద్యతలను చేపట్టారు. కార్పొరేషన్ ఛైర్మన్ గా ఆమె తీసుకున్న నిర్ణయాలు వివాదాలుగా ఉన్నాయని చెబుతున్నారు. అదే సమయంలో మంత్రిగా ఉన్న సమయంలో ఆడుదాం ఆంధ్ర పేరిట వైసీపీ ప్రభుత్వ హయంలో రాష్ట్రమంతటా క్రీడా సంబరాలను నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని టీడీపీ నేతలు ఆరోపించారు. ఆడుదాం ఆంధ్రపేరిట వంద కోట్ల రూపాయల స్కామ్ జరిగిందని టీడీపీ నేతుల సీఐడీ అధికారులకు ఫిర్యాదు కూడా చేశారు

**కొత్త ప్రభుత్వం రాగానే...**

కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పాత్యా సంఘం, కబడ్డీ అసోసియేషన్ లు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై సీఐడీకి ఫిర్యాదు చేశాయి. వంద కోట్ల రూపాయల స్కాం జరిగిందని వారు ఆరోపించారు. ఆర్కే రోజా పై కేవలం ఇదే కాకుండా తిరుమలలో దర్శనం టిక్కెట్ల విషయంపై కూడా ఫిర్యాదులు చేసే అవకాశాలున్నాయి. ఆడుదాం ఆంధ్ర కేసులో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పేరు కూడా వినపడింది. పెద్దయెత్తున అవినీతి జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో సీఐడీ అధికారులు ఫైలు దుమ్ము దులుపుతున్నారని తెలిసింది. రెచ్చిపోతున్న రోజాను అడ్డుకట్ట వేయడానికి కేసు నమోదు చేసి విచారించడం మినహా మరొక మార్గం లేదని భావించి ఆ దిశగా చర్యలకు దిగుతున్నట్లు తెలిసింది. మరి ఆర్కే రోజా కేసులను తట్టుకుని ఎలా బయటపడతారన్నది చూడాల్సిందే.

# టాటూలు వేయించుకోవడం సురక్షితమేనా?...
# నిపుణులు ఏం చెబుతున్నారంటే...!



పది మందిలో ప్రత్యేకంగా కనిపించాలనే మనస్తత్వం ఉన్న వాళ్లు టాటూలు వేయించుకుంటారు. అయితే, టాటూలు వేయించుకోవడం సురక్షితమేనా అనే అంశం చాన్నాళ్లుగా చర్చనీయాంశంగా ఉంది. టాటూలు వేసేందుకు ఉపయోగించే సూదులు అపరిశుభ్రంగా ఉండడం, ఒకరికి వాడిన సూదులు మరొకరికి వాడడం వంటి కారణాలతో హెచ్ఐవీ, హెపటైటిస్ వంటి వైరస్ లు వ్యాపించే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో, నిపుణులు ఏం చెబుతున్నారో ఓసారి చూద్దాం.

**టాటూ వేయించుకునే ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు**

శరీరంపై టాటూ వేయించుకోవాలనుకునే ప్రదేశంలో వారం ముందు నుంచి మాయిశ్చరైజర్ రాయడం ప్రారంభించాలి.
చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి తగినంత నీరు త్రాగాలి.
టాటూ వేయించుకునే నాలుగు రోజుల ముందు వరకు ఆ ప్రాంతంలో వాక్సింగ్ లేదా ఎపిలేషన్ చేయకూడదు.
సూర్యరశ్మి నుంచి చర్మాన్ని కాపాడుకోవాలి.
టాటూ వేయించుకునే 24 గంటల ముందు ఆల్కహాల్ లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించకూడదు.
అపాయింట్‌మెంట్‌కు ముందు బాగా తినాలి.

**టాటూ వేసిన తర్వాత తీసుకోవలసిన జాగ్రత్తలు**

టాటూ వేసిన తర్వాత 10 రోజుల వరకు వ్యాయామం మరియు క్రీడలకు దూరంగా ఉండాలి. మూడు వారాల వరకు స్విమ్మింగ్, బీచ్‌లు, బాత్‌టబ్‌లు మరియు జాకుజీలను నివారించాలి. చర్మాన్ని ఎల్లప్పుడూ తేమగా ఉంచుకోవాలి. టాటూ ఆర్టిస్ట్ ఇచ్చిన సూచనలను పాటించాలి.

**టాటూలు సురక్షితమేనా?**

సరైన పద్ధతిలో, తగిన జాగ్రత్తలతో టాటూలు వేయించుకుంటే సురక్షితమే. టాటూ వేసే స్టూడియో పరిశుభ్రంగా ఉండాలి. రంగుల్లో కొన్ని రంగులు అలెర్జీ కారకాలను కలిగి ఉంటాయి. కాబట్టి రంగు టాటూ వేయించుకునే ముందు జాగ్రత్తగా ఉండాలి. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు టాటూ వేయించుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి.

**ఏ టాటూలు ఎక్కువగా నొప్పి కలిగిస్తాయి?**

వేళ్లపై, అరచేతుల్లో, పాదాలపై, మోకాళ్ళపై, మోచేతులపై, వెన్నెముకపై మరియు నడుముపై వేసే టాటూలు ఎక్కువగా నొప్పిని కలిగిస్తాయి. ముంజేతులు మరియు పక్కటెముకలపై వేసే టాటూలు తక్కువ నొప్పిని కలిగిస్తాయి.

**టాటూలు వెలిసిపోకుండా ఎలా నివారించాలి?**

కాలక్రమేణా టాటూ సిరా విచ్ఛిన్నమవుతుంది. టాటూలు వాటి సంతృప్తతను మరియు స్పష్టతను కోల్పోతాయి. సూర్యరశ్మి, సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం, టాటూ వేసే ప్రదేశం మరియు పరిమాణం వంటి అంశాలు కూడా టాటూ వెలిసిపోవడానికి కారణమవుతాయి. టాటూ వేసిన తర్వాత సన్‌స్క్రీన్ రాసుకోవడం వల్ల రంగు మారకుండా కాపాడుకోవచ్చు. కీళ్ళు మరియు చర్మపు ముడతలు దగ్గర చిన్న టాటూలు వేయించుకోకపోవడం మంచిది.

**ప్రస్తుతం ఏ టాటూలు ఎక్కువగా ప్రాచుర్యంలో ఉన్నాయి?**

యువత సాధారణంగా సన్నని గీతలతో ఉండే పాతకాలపు టాటూలను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. సైబర్ సిగిల్స్ కూడా ప్రస్తుతం చాలా ప్రాచుర్యం పొందాయి. ప్రస్తుత ట్రెండ్ ఏమిటంటే టాటూలను ప్రదర్శన కోసం కాకుండా సొంత సంతృప్తి కోసం వేయించుకుంటున్నారు.

# పిల్లలు ఇలా ప్రవర్తిస్తుంటే...
# అర్థం ఏమిటో తెలుసా?

**ప్రతి ఇంట్లో పిల్లలు అల్లరి చేయడం సాధారణమే...**
**పిల్లల అల్లరిని నియంత్రించడానికి తల్లిదండ్రులు కోప్పడటమూ తెలిసిందే...**
**కొందరు తల్లిదండ్రుల తీరును బట్టి పిల్లలు ఎలా ప్రవర్తిస్తారనేది తేల్చి చెబుతున్న మానసిక నిపుణులు**



పిల్లలు అన్నాక అల్లరి చేయడం మామూలే. చాలా మంది తల్లిదండ్రులు పిల్లల అల్లరిని కట్టడి చేయడానికి ఏదో రకంగా ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరైతే మరీ తిట్టడం, కొట్టడం వరకు వెళుతుంటారు. అయితే, ఇలా తిట్టడం, కొట్టడం వల్ల పిల్లల ప్రవర్తనలో కొన్ని రకాల మార్పులు వస్తాయని పిల్లల మానసిక నిపుణులు చెబుతున్నారు. అత్యంత కఠినం (స్ట్రిక్ట్)గా వ్యవహరించే వారి పిల్లల్లో ప్రమాదకరమైన ప్రవర్తన అలవడుతుందని హెచ్చరిస్తున్నారు. పిల్లలపై తీవ్ర ఒత్తిడి, కఠినంగా వ్యవహరిండం వల్ల ఈ కింది లక్షణాలు ఏర్పడుతాయని సూచిస్తున్నారు.

**పిల్లల్లో మూడ్ స్వింగ్స్ సమస్య**

పిల్లల పట్ల తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరిస్తూ ఉంటే... పిల్లల్లో మూడ్ స్వింగ్స్ సమస్య తలెత్తుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉద్వేగాలను నియంత్రణలో ఉంచుకోలేకపోతారని... ఉన్నట్టుండి కోపగించుకోవడం, గట్టిగా అరవడం వంటి లక్షణాలు పెరిగిపోతాయని స్పష్టం చేస్తున్నారు.

**అన్నీ దాచిపెట్టే అలవాటు**

తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరిస్తే... వారికి భయపడి అన్ని విషయాలను దాచిపెట్టే అలవాటు పెంచుకుంటారని నిపుణులు చెబుతున్నారు. మంచి అయినా, చెడు అయినా ఓపెన్ గా చెప్పడానికి ఇష్టపడని వ్యక్తులుగా మారతారని స్పష్టం చేస్తున్నారు.

**ఎదురుతిరిగే మనస్తత్వం**

పిల్లలపై తీవ్రంగా ఒత్తిడి పెడితే, రూల్స్ పెడుతూ ఉంటే... ఎదురుతిరగడం, ఎదురు ప్రశ్నించడం మొదలవుతుందని నిపుణులు తేల్చి చెబుతున్నారు. తమ జీవితంపై పెత్తనం ఏమిటనే స్థాయికి ఇది చేరవచ్చని హెచ్చరిస్తున్నారు.

**ఆత్మవిశ్వాసం లేమి...**

తల్లిదండ్రుల కఠిన ప్రవర్తన వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం లోపిస్తుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అందువల్ల పిల్లలను తరచూ తిట్టడం, చెప్పినట్టు వినడం లేదని, ఆశించినట్టుగా చదవడం లేదని అతిగా ఒత్తిడి చేయడం మంచిది కాదని స్పష్టం చేస్తున్నారు.

**మానసికంగా ఆందోళన(యాంగ్జైటీ)కి లోనవడం...**

ఏవైనా చిన్న తప్పులు చేసినా తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరించడం వల్ల పిల్లలు తీవ్ర మానసిక ఆందోళనకు (యాంగ్జైటీ)కి లోనవుతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది దీర్ఘకాలంలో ప్రమాదకరంగా పరిణమిస్తుందని పేర్కొంటున్నారు.

**ఎవరితోనూ కలవలేకపోవడం...**

తల్లిదండ్రుల కఠిన ప్రవర్తన వల్ల పిల్లలు ఎవరితోనూ కలవక, ఒంటరితనాన్ని ఇష్టపడేవారిగా ద
తయారవుతారని నిపుణులు చెబుతున్నారు. స్నేహితులనూ దూరం చేసుకుంటారని, భవిష్యత్తులో ఇంట్రావర్టులుగా మారతారని హెచ్చరిస్తున్నారు.

**ప్రోత్సాహం లేక వెనుకబడిపోవడం**

తరచూ ఇది చేయలేదు, అది చేయలేదు, సరిగా చదవడం లేదంటూ తీవ్రంగా ఒత్తిడి చేసే తల్లిదండ్రుల వల్ల పిల్లల్లో మోటివేషన్ లేకుండా పోతుందని నిపుణులు చెబుతున్నారు. పిల్లలకు ప్రోత్సాహం కరవై దేనిపైనా దృష్టిపెట్టక వెనుకబడిపోతుంటారని హెచ్చరిస్తున్నారు.

# నిధి అగర్వాల్ పై హీరోలిద్దరు బరువైన బాధ్యత!



నిధి అగర్వాల్ చెప్పుకోవడానికి రెండు పెద్ద చిత్రాలు చేతిలో ఉన్న సంగతి తెలిసిందే. పవన్ కళ్యాణ్ తో కలిసి - హరిహర వీరమల్లు - అనే పీరియాడిక్ చిత్రంలో నటిస్తోంది. ఇందులో అమ్మడు బలమైన పాత్రే పోషిస్తుంది. ఈ సినిమా రిలీజ్ దాదాపు ఖాయమైనట్లే. మే 9న సినిమా రిలీజ్ అయ్యే అవకాశాలు ఎక్కువ గానే ఉన్నాయి. ఇప్పటికే రిలీజ్ పలుమార్లు వాయిదా పడిన నేపథ్యంలో? మే 9 మాత్రం పక్కాగా వచ్చేస్తుందని అంతా నమ్ముతున్నారు.

ఈ నేపథ్యంలో ఈ సినిమాకి సంబంధించిన ప్రచారం బాధ్యతలు నిధి అగర్వాల్ ఒంటి చేత్తో ఎత్తుకోవాల్సిందే. ఎందుకంటే పవన్ కళ్యాణ్ సినిమా ప్రచార కార్యక్రమాల్లో ఎలాగూ పాల్గొనరు. ఆయన కేవలం రిలీజ్ కి ముందు నిర్వహించే ప్రీ రిలీజ్ ఈవెంట్ కి మాత్రమే వస్తారు. పైగా ఇప్పుడు ఆయన ఉన్న బిజీ షెడ్యూల్ లో ఆ రోజు అయినా వస్తారా? రారా? అన్నది పెద్ద సందేహం. కాబట్టి ఆయన బాధ్యతలు కూడా నిధి అగర్వాల్ నెత్తిన వేసుకుని ప్రచారం చేయాల్సిందే. ఈ విషయంలో నిధి అగర్వాల్ నిర్మాతలకు సహకరిస్తుంది. కానీ నిధి అగర్వాల్ పక్కనే పవన్ కళ్యాణ్ కూడా ఉంటే? అది ఆమెకు కలిసొస్తుంది. ఆయన కూడా నిధి అగర్వాల్ గురుంచి మైక్ పట్టుకుని రెండు ముక్కలు మాట్లాడితే? అభిమానుల్లోకి వెళ్తుంది. ఆదరణ పెరుగుతుంది. సంయుక్తా మీనన్ సహా కొంత మంది భామల విషయం లో పవన్ ఇలాంటి సహకారం గతంలో అందించిన సంగతి తెలిసిందే. మరి ఆ అదృష్టం నిధికి ఉందో? లేదో? మరోవైపు అమ్మడు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో కలిసి రాజాసాబ్ లోనూ నటిస్తోంది. ఈ సినిమా కూడా ఇప్పటికే రిలీజ్ అవ్వాలి. కానీ అది జరగలేదు. ఇంకా సెట్స్ లోనే ఉంది. రిలీజ్ పై ఇంకా క్లారిటీ రాలేదు. ఈ సినిమా గురించి మాట్లాడే వేదిక దొరికనప్పుడల్లా? తనని తాను ఎలా ప్రమెట్ చేసుకోవాలో చూసుకుంటుంది. కానీ రాజాసాబ్ ప్రచార పరంగా ప్రభాస్ ఎక్కువగా భాగమయ్యే అవకాశం తక్కువగానే ఉందంటున్నారు. ప్రీరిలీజ్ కి తప్ప మిగతా కార్యక్రమాల్లో ఆయనా భాగం కాలేరు.



ఐశ్వర్య రాజేష్: గ్రేస్‌తో మెరుస్తున్న స్టైల్ ఐకాన్



నాక్షి చౌదరి గ్లామరస్ మెటాలిక్ డ్రెస్‌లో అదరగొట్టింది

## ఫోటో స్టోరి: ఫెదర్ క్వీన్ ఊర్వశి రౌతేలా



బాలీవుడ్, టాలీవుడ్‌లో పరిచయం అవసరం లేని పేరు ఊర్వశి రౌతేలా. ఈ పంజాబీ బ్యూటీ ఓవైపు మెయిన్ స్ట్రీమ్ సినిమాలు చేస్తూనే, స్పెషల్ నంబర్లలోను నర్తిస్తోంది. ఇటీవల ఎన్బీకే సరసన %-%దబిడి దిబిడి%-% పాటతో మరోసారి దేశవ్యాప్తంగా యూత్ ని ఆకర్షించింది. ప్రముఖ క్రికెటర్ పంత్‌తో డేటింగ్ గొడవలతోను ఊర్వశి పేరు మార్మోగింది. క్రికెటర్ తో వివాదం తనను బాగా ఫేమస్ అయ్యేలా చేసంది. ఇక తానేం చేసినా తనను తాను సమర్థించుకుంటూ తెలివిగా ముందుకు సాగిపోతోంది ఈ పంజాబీ బ్యూటీ.

ఇటీవలే కేన్స్ - 2025 ఉత్సవాల్లోను ప్రత్యక్షమైన ఊర్వశి.. తనను ఫలానా హాలీవుడ్ స్టార్స్ మెచ్చుకున్నారని, క్వీన్ ఆఫ్ కేన్స్ అని పిలిచారని కామెంట్ చేసి దొరికిపోయింది. ఇక ఊర్వశిపై కామెంట్లు చేసేందుకు ఒక సెక్షన్ నెటిజనులు ఎప్పుడూ సిద్ధంగా ఉన్నారు. అందువల్ల నిరంతరం ఊర్వశి ట్రోలింగ్ కి గురవుతోంది.

తాజాగా ఈ భామ స్టన్నింగ్ ఫోజ్ ఒకటి ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. వైట్ అండ్ వైట్ లుక్ లో ఊర్వశి నిజంగా స్టన్నర్ గా కనిపిస్తోంది. ఇది ఊలు, అందమైన ఫెదర్స్ తో ఎంతో భారీతనంతో డిజైన్ చేసిన లెహంగా. దీనికోసం పక్షుల ఫెదర్స్ ని ఉపయోగించుకున్న తీరు ఆకట్టుకుంది. ఊర్వశి ఈ కొత్త డిజైనర్ లుక్ లో చాలా ప్రత్యేకంగా కనిపిస్తోంది. ఈ ఫోటోషూట్ ని షేర్ చేయడమే గాక దీనికి అందమైన క్యాప్షన్ ని ఇచ్చింది. మన ఆత్మలు దేనితో తయారు చేసినా.. అతడి హృదయం %ఁ% నా హృదయం ఒకటే! అని లవ్ సింబల్ ని షేర్ చేసింది. మొత్తానికి ఊర్వశి నిరంతరం తన ఉనికిని చాటుకునేందుకు చేయని ప్రయత్నం లేదు. ఇప్పుడు వైట్ అండ్ వైట్ ఫెదర్ లెహంగాలో ఎంతో ముగ్ధ మనోహరంగా కనిపిస్తోంది.